

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 8, మే 2025

4 పేజీలు








# అశ్వవాహనంపై వరునిగా అలరించిన శ్రీనివాసుడు

**వైభవోపేతంగా రెండో రోజు పద్మావతి పరిణయోత్సవం**

తిరుమల,మే 07,మనం న్యూస్: తిరుమల నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుగుతున్న శ్రీ పద్మావతి పరిణయోత్సవాలు రెండో రోజు వైభవంగా జరిగాయి. శ్రీ పద్మావతీ శ్రీనివాసుల పరిణయోత్సవ మహోత్సవంలో రెండవ రోజైన వైశాఖశుద్ధ దశమి తిథి అలనాటి వివాహ సుముహూర్త దినమని పురాణ ప్రశస్తి. కనుక ఈ మూడు రోజుల పద్మావతీ పరిణయోత్సవంలో రెండవ రోజుకు ప్రత్యేకత ఉంది.బుధవారం సాయంత్రం శ్రీ మలయప్ప స్వామివారు అశ్వవాహనాన్ని అధిరోహించి సకల సార్వభౌమాధికార లాంఛనాలతో బయలుదేరి, వెంట వేరు వేరు బంగారు తిరుచ్చీలపై శ్రీదేవి మరియు భూదేవి అనుసరించగా నారాయణగిరి ఉద్యానవనానికి చేరుకున్నారు. మొదటిరోజు



మాదిరే శ్రీ స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు జరిగింది. ఈ కొలువులో చతుర్వేద పారాయణం అనంతరం, అమృత వర్షిణి, హిందూస్థాని,ఆనంద భైరవి, కళ్యాణి, దర్బార్ రాగాలలో వాయిద్య విన్యాసాలు, శ్రీ పద్మావతి శ్రీనివాస దివ్య వివాహ ఘట్ట హరికథా పారాయణం, అన్నమాచార్య సంకీర్తన వైభవం ఇత్యాది కార్యక్రమాలు రసరమ్యంగా నిర్వహించారు. ఆ తరువాత శ్రీవారు దేవేరులతో పల్లకినెక్కి తిరువీధులగుండా ఊరేగుతూ ఆలయంలోకి ప్రవేశం చేశారు. ఈ ఉత్సవం కారణంగా శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర

**భక్తుల బైరాగి వేషధారణ**



తిరుపతి మే 7 మనం న్యూస్ : తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో బుధవారం (07-05-2025) గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు బైరాగి వేషం ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి దర్శనం పొందారు. ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం. తొలి రోజు భక్తులు బైరాగి వేషంతో అమ్మవారిని పూజించడం జాతరలో ప్రత్యేక ఆచారం.తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఆలయానికి విచ్చేసి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఆలయ ఈవో జయకుమార్ మాట్లాడుతూ, పాలెగాళ్ల అరాచకాలను అరికట్టేందుకు అవతరించిన దేవతగా భక్తులు గంగమ్మను భావిస్తారు. భక్తులు ప్రతిరోజూ భిన్నమైన వేషాలు %-% బైరాగి, బండ, తోటి, దొర, మాతంగి, సున్నపుకుండలు వేషాలు ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందవచ్చునని కోరుచున్నాము. ఈ వేషధారణ భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు వేప మండలు పట్టుకోవడం, ఒకరినొకరు తిట్టుకోవడం వంటి సంప్రదాయాలను పాటించడం విశేషం. ఆచారాలు, సంప్రదాయ వేషాలతొ గంగమ్మ తల్లిని సంతోషపెట్టేతె అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం, ఆలయం భక్తులతో కిటకిటలాడటం ఈ జాతర వైభవం ప్రాముఖ్యత తెలియజేస్తున్నది.

# అగ్గి వీరుడు అల్లూరికి అశ్రునివాళి

**సీతారామరాజు వర్ధంతికి సంతాపం**

**ఘన నివాళులు అర్పించిన అల్లూరి అభిమానులు**

తిరుపతి,మే 7 : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, భరతమాత ముద్దుబిడ్డ, తెలుగు జాతి గర్వపడే విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అల్లూరి అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సీతారామరాజు స్వాతంత్రం కోసం మన్యం వాసుల్లో చైతన్యం తీసుకొచ్చిన విధి విధానాలను గుర్తు చేసుకుంటూ, ఆంగ్లేయుల చేతిలో అసువులు బాసిన అల్లూరికి ఘనంగా నివాళులు అర్పించారు. వందేమాతరం నినాదంతో రెండు నిమిషాలు మౌనం పాటించి అల్లూరి సీతారామరాజును స్మరించుకుంటూ, ఆయన చేసిన సేవలను కొనియాడుతూ అశ్రు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ హెచ్ విఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కోనేటి రవిరాజు, రాయలసీమ కార్యదర్శి సుందర్ కుమార్ రాజు, నాయకులు మాధవరాజు, భాస్కర్ రెడ్డి, సాయి కృష్ణమరాజు, శంకర్ రాజు, కాంట్రాక్టర్ గిరిరాజు, వేణుగోపాల్,రమణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, లోక్ సింగ్, షణ్ముగం, రుక్మాంగదరాజు, కృష్ణంరాజు, చంద్రశేఖర్ రాజు, సాల్వ వెంకట మునిరాజు, బాలాజీ, రామస్వామి, సాయిబాబా, మనోహర్ యాదవ్, సంపూర్ణమ్మ, వాణి, నీరజ, భార్గవి, జయంతి, చిన్నపరాజు, కిరణ్, సుధాకర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



## నిర్ణీత సమయంలో

# ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి చేయండి

**కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.**

తిరుపతి, మే 7 : స్మార్ట్ సిటీ లో భాగంగా నగరంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, స్మార్ట్ సిటీ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య,



ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలసి సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, చైర్మన్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశామని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని గడువు లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఏఈకాం ప్రతినిధులు బాలాజి, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో భక్తులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ భక్తులతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతర కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద భక్తుల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.





## తిరుపతి రూరల్ మండలంలో

# గంగమ్మ జాతర్లకు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబీకులు సారె సమర్పణ

పేరూరు గ్రామం నుంచి సారె సమర్పణ ప్రారంభించిన చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడి సాయినగర్ నుంచి గంగమ్మలకు సారె సమర్పణను ప్రారంభించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తిరుపతి మే 7మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలంలో బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల లోపు 20 గ్రామాలకు చేరిన చెవిరెడ్డి సారె గత పదేళ్లుగా తమ్మలగుంట శ్రీ కల్యాణ వెంగటేశ్వర స్వామి ఆలయం నుంచి గంగమ్మ జాతరలకు పల్లెల్లో సారెలు సమర్పణ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామల్లోకి సారె తెచ్చిన చెవిరెడ్డి బిడ్డలైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలకు వేదాంతపురంలో చెరుకుల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో ఊరేగింపుగా డప్పులు,టపాకాయలు పేల్చుతూ, వేషదారనతో ఘణ స్వాగతం పలికారు.భారీగా గ్రామస్తులు తరలిరాగా గంగమ్మ తల్లికి కుపూజలు నిర్వహిచారు.గ్రామంలోని ప్రజలను ఆత్మీయంగా పలకరిం చారు.ఆత్మీయ స్వాగతం పలికిన గ్రామ పెద్దలు, జాతర నిర్వాహకులు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని పార్టీలకు అతీతంగా ఎంతో ఆత్మీయతతో పలకరించారు. గంగ జాతరకు వచ్చిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో సెల్ఫీలు తీసుకుని హడావుడి చేసిన కుర్రాళ్లు. ప్రతి గ్రామంలో జరిగే గంగ జాతరలో సందడి చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు అన్ని విధాలుగా మంచి జరగాలని, గంగమ్మ చల్లని చూపు వారికి కలగాలని కోరుకుంటూ నడి వీధి గంగమ్మలను మోహిత్ రెడ్డి ప్రార్థించారు.వేదాంతపురంలో పెద్దఎత్తున చెరుకుల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదానకార్యక్రమాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తిరుపతి విమానాశ్రయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ ఐటీ శాఖ మాత్యులు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారిని స్వాగతం పలికిన తిరుపతి జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహా యాదవ్ గారు.

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడు

3లో



# 18 నుంచి చిత్తూరు ప్రీమియర్ లీగ్ -1

### మ్యాచ్ లన్ని సిక్స్ కెమెరాస్ తో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నాం

### జిల్లా క్రీడాకారులు ఏపీఎల్,ఐపిఎల్ ఆడాలన్నదే లక్ష్యం

### జిల్లాలో టర్ఫ్ పిచ్చులు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం

### సీడీసీఏ అధ్యక్షులు విజయకుమార్







తిరుపతి మే 7 మనం న్యూస్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్),ఆంధ్ర క్రికెట్ లీగ్ (ఏపిఎల్)తరహాలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చిత్తూర్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ (సిడిసిఏ)ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి చిత్తూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్-1)నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు,ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)తెలిపారు.తిరుపతిలోని ఆయన నివాసం వద్ద బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రికెట్ ప్రేక్షకులను ఉత్సాహపరుస్తున్న ఐపీఎల్ లో ఎలాగైనా ఆడాలని ప్రతి క్రీడాకారుడు కోరుకుంటారు. ఇండియా క్రికెట్ జట్టులో చోటు సంపాదించాలంటే ఐపీఎల్ లో సత్తా సాటితే ఎంపికవ్వడం ఖాయమన్నారు.అందుకోసం ప్రతి ఒక్కరు ప్రయత్నిస్తూ ఉంటారు కానీ సరైన సదుపాయాలు లేక టాలెంట్ ఉన్నప్పటికీ చాలామంది క్రీడాకారులు రాణించలేకపోతున్నారన్నారు. అదేవిధంగానే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులకు ఆ అవకాశాలు తక్కువగా ఉందని, ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాల్లో టర్ఫ్ పిచ్చులు లేనందువలన పిల్లల ఎదుగుదల తగ్గిపోతున్నదని,ఈ కారణంతో క్రీడాకారులకు పెద్దగా అవకాశాలు రాకుండా పోతున్నాయని తెలిపారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పెద్దలను సంప్రదించి,జిల్లాలో టర్ఫ్ పిచ్చులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.రాబోవు రోజులలో జిల్లా నుంచి 30 నుండి 40 మంది వరకు ఏపీఎల్,ఐపీఎల్ కు ఆడాలన్నదే జిల్లా అసోసియేషన్ లక్ష్యమని,ఆదిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.అందులో భాగంగా క్రింది స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు,సిపిఎల్ -1ను నిర్వహించాలని జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించిందన్నారు.దీనికి సంబంధించిన స్పాన్సర్లు అన్నీ కూడా ఇప్పటికే సిద్ధం చేశామని,ఈ నెల 18వ తేదీ నుంచి ఎస్వీ యూనివర్సిటీ క్రీడా మైదానంలో సిపిఎల్ టోర్నీ నిర్వహిస్తామన్నారు. 17 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు గల క్రీడాకారులు ఇందులో పాల్గొనవచ్చని,వచ్చే స్పాన్సర్ల నుంచి క్రీడాకారులకు లబ్ధి చేకూరేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.ఇందుకు 5 టీములను ఏర్పాటు చేస్తామని, మ్యాచ్ లన్ని 6 కెమెరాస్ తో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తామన్నారు. దీనివలన క్రీడాకారులకు మరింత ప్రోత్సాహంతో పాటు తమ క్రీడను మరింత మెరుగుపరుచుకోగలరని తెలిపారు.ఈనెల 11వ తేదీన లీలామహల్ సమీపంలోని కీస్ వికాస్(రేనెస్ట్)హోటల్లో 5 టీములకు ఆక్షన్ నిర్వహించనున్నామని,ఈ ఫ్రాన్సైజ్ ను దక్కించుకోవాలనుకునే ఆసక్తి కలిగిన ప్రముఖ సంస్థలు ఇందులో పాల్గొని టీంలను దక్కించుకోవచ్చన్నారు.ఈ ఆక్షన్ ఉదయం 10 నుంచి 12:30 గంటల వరకు జరుగునని క్రికెట్ విజయ్ తెలియజేశారు.ఆపరేషన్ సింధుపై ఆయన స్పందిస్తూ భారతదేశ మొదలుపెట్టిన ఆపరేషన్ సింధు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.అనంతరం రంజీ ట్రోఫీ క్రీడాకారులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సిపిఎల్-1 నిర్వహించడం సంతోష్ దాయకమన్నారు.ఇది క్రికెట్ క్రీడాకారులకు మంచి ప్లాట్ఫారం గా ఏర్పడుతుందని దీన్ని ప్రతి క్రికెట్ క్రీడాకారుడు సద్వినియోగం చేసుకొని సిపిఎల్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి గిరి ప్రకాష్,ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి,శ్రీధర్ కుమార్, సంయుక్త కార్యదర్శి సతీష్ యాదవ్,మెంబర్స్ హరి,శివప్రసాద్, డి.వి రమణ,రంజి ట్రోఫీ, స్టేట్,జిల్లా సీనియర్ క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

### సిపిఎం అగ్రనేతలు ఎంఏ బేబీ, బీవి రాఘవులు రాక

### పరిపాలనలో కూటమి ప్రభుత్వం విఫలం..

### జిల్లా కార్యదర్శి వి. నాగరాజు



తిరుపతి మే 7 మనం న్యూస్ : తిరుపతిలో ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని, సమావేశాలకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు తెలిపారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పాతికేళ్ల తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశాలకు ప్రతి ఒక్క కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా అడుగులు వేయాలన్నారు. కానీ కూటమి ప్రభుత్వం పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్పొరేట్ శక్తులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాయని ఆరోపించారు. పేదల సమస్యలను అలాగే ఉన్నాయని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అమరావతి

శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ముఖ్యంగా విభజన హామీలు పూర్తిగా విస్మరించిందన్నారు. వెనకబడిన రాయలసీమ అభివృద్ధికి పైసా నిధులు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా గురించి మాట్లాడకుండా దాటవేయడం దారుణం అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలను ఆపి, ప్రభుత్వం నడిపించాలని కోరారు. ప్రధాన ప్రతిపక్షం వైసీపీ పార్టీ సమస్యలపై పోరాటాలు చేయడం లేదని సిపిఎం మాత్రమే ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తుందని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు నియోజకవర్గంలో పేదల ఇల్లు పూజ చేసిన తర్వాత కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధ్యత రహితంగా ఉందని విమర్శించారు.రాష్ట్రంలో పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని దందాలు పెరిగాయని అవినీతి విచ్చలవిడిగా ఉంటే నియంత్రించడం విఫలమైందన్నారు. రాష్ట్రంలో కోటి మందిపై కార్మికులు చాలి చాలని చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధరలు పెరిగిన వారి సమస్యలపై పోరాటం చేపట్టాలని సిపిఎం భావిస్తుందన్నారు. రైతాంగం గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయం తలకు మించిన భారంగా మారిందన్నారు. వ్యవసాయ కూలీలు , కౌలు రైతులు, ఎదుర్కొంటున్నారని సమస్యలపై సిపిఎం పలు సందర్భాల్లో ఆందోళన చేసామన్నారు.

**తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలి:**

తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు వెచ్చించకూడదు అని బిజెపి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రోజుకు లక్ష మంది తిరుపతికి యాత్రికులు రాకపోకలు సాగిస్తున్నారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందన్నారు. దాన్ని గురించి పట్టించుకోకుండా బిజెపి నేతలు టీటీడీ నిధులు నగర అభివృద్ధికి వాడకూడదు అని చెప్పడం మంచిది కాదన్నారు. తిరుపతి అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించకుండా దేశంలో ఇతర ప్రాంతాల్లో కళ్యాణ మండపాల నిర్మాణం పేరుతో నిధులు మళ్లించడం అన్యాయం అన్నారు. తిరుపతిలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే సిమ్స్ ,బర్డ్, రుయా, మెటర్నటీ ఆసుపత్రికి నిధులు సక్రమంగా కేటాయించడం లేదని పేదలకు ఉచిత వైద్యం కూడా చేయడం లేదని, పేదలు వైద్యం చేయించుకోవాలంటే లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి పెట్టుకోలేనివారు ఉన్నారన్నారు. గరుడ వారిది నిర్మాణాన్ని కూడా బిజెపి అడ్డుకోవడం జరిగిందన్నారు. తిరుపతి పారిశుధ్యానికి టిటిడి నిధులు వెచ్చించాలని దీనికి కూడా బిజెపి అడ్డుకోవడం అన్యాయమన్నారు. తిరుపతి అభివృద్ధికి బిజెపి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ప్రజలు గమనించాలని కోరారు. కూటమి ప్రభుత్వం బిజెపి చెప్పినట్టు వినడం మంచిది కాదన్నారు. గత ప్రభుత్వాలయంలో అంగన్వాడీలు 42 రోజులు పాటు సమ్మె చేశారని వారి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు దీంతో పాటు మున్సిపల్ కార్మికులు విద్యుత్, ఆశ, మధ్యాహ్నం భోజనం ,ప్రభుత్వ,, ప్రైవేట్ రంగాల్లో పనిచేసిన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రానున్న రోజుల్లో సిపిఎం చేపట్టబోయే పోరాటాలకు కలిసి వచ్చే శక్తులును కలుపుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని చెప్పారు.

**నేడు ప్రదర్శన బహిరంగ సభ :**

సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు సందర్భంగా ఈనెల ఎనిమిదో తేదీన రాష్ట్ర కార్యదర్శి వర్గం జరగనుంది. అదే రోజు సాయంత్రం మూడున్నర గంటలకు ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి భారీ ప్రజా ప్రదర్శన తర్వాత కచిఫ్ ఆడిటోరియంలో సభ నిర్వహిస్తున్నట్లు నేతలు తెలిపారు ఈ సమావేశాలకు సిపిఎం అగ్ర నేతలు హాజరవుతారు 8,9, 10వ తేదీలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం పలవల్లి రామకృష్ణారెడ్డి హాల్లో జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, ఆర్ లక్ష్మి, పి సాయి లక్ష్మి, మాధవ పి. వేణు గోపాల్, రవి పాల్గొన్నారు.

# ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి.. చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం..

### జూన్ 12 నుండి ప్రత్యక్ష ఆందోళన




మదనపల్లి, మే 7,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా ముదివేడు రిజర్వాయర్ నిర్వహిస్తులకు నష్టపరిహారం చెల్లించాలని, పునరావసం కల్పించాలని, లీజు బకాయిల చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి పట్టణంలోని ఆటోనగర్ లో గల సీసీఎల్ఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం సిసిఎల్ఏ అడిషనల్ కమిషనర్ ఎన్ ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే జూన్ 12 వ తేదీ నుండి ప్రత్యక్ష కార్యాచరణ కు దిగుతామని నిరవధిక దీక్ష చేస్తామని, న్యాయం కొరకు కోర్టుకు వెళతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్లీజ్ బకాయిలు చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం బలవంతంగా రిజర్వాయర్ కు భూములు తీసుకొని నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గానీ ఈ సమస్య గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. 1200 ఎకరాల్లో టమాటా పంటలు వేసి 300 మంది రైతులు ఆదాయం సంపాదించే వాళ్ళని అన్నారు. బలవంతంగా తీసుకునే సమయంలో నిర్వాసితులు ఆందోళన చేయడం వలన ఎకరానికి 12 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆమెని నెరవేర్చలేదు. కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. హైకోర్టు 191 ప్రకారం పరిహారం ఇవ్వాలని చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని అన్నారు. లక్షల కోట్ల రూపాయలు పెట్టి రాజధాని నిర్మాణం చేస్తామని చెప్పి ప్రభుత్వానికి ముదిగోడు రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి 200 కోట్ల రూపాయలు లేవా అని ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట ప్రకారం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. 300 మంది రైతులు ఆ భూముల్లో బోరు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ సంవత్సరానికి రెండు మూడు పంటలు పండించుకొని వచ్చే పల సాయంతో రైతులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా వారి భూములను బలవంతంగా తీసుకొని 2021 సంవత్సరంలో రిజర్వాయర్ పనులు ప్రారంభించారని అన్నారు. రైతులు భూములు తీసుకోవద్దని అధికారుల చుట్టూ తిరిగితే రైతులందరికీ ఎక్కువ నష్టపరిహారం ఇస్తామని చెప్పారని అన్నారు. సంవత్సరానికి ఎకరానికి 45 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా నిరసన తెలియజేసే రైతులపై నిర్బంధంగా ప్రదర్శించి దౌర్జన్యంగా పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కానీ ఎప్పటి వరకు రైతులకు పరిహారం అందించలేదని అన్నారు. కుటుంబాలు గడవక పస్తులతో రైతులు జీవిస్తున్నారని అన్నారు. ఇలాగే కొనసాగితే పిల్లలను చదివించుకోలేని దుస్థితి ఏర్పడుతుందని, వ్యవసాయ కార్మికుల పరిస్థితి ఇంకా దుర్భరంగా మారిందని అన్నారు. ఇలాంటి తరుణంలో న్యాయం చేయాలని సిసిఎల్ఏ కార్యాలయం వద్దకు వచ్చి నిరసన తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అన్నమయ్య జిల్లా సిపిఎం కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం బలవంతంగా భూములు లాక్కోవడం జరిగిందని అన్నారు. నష్టపరిహారం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 22 మంది మాత్రమే నష్టపరిహారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని అన్నారు. 300 మంది రైతులు ఉంటే అందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా లీజు చెల్లించడం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా లీజ్ పెంచి బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సంఘ నాయకులు ఆర్ రాజేష్, సి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, ఆర్ లక్ష్మీదేవి, సి కుమారి, ప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడమే లక్ష్యం..




గుడిపాల: రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించడమే స్కిల్ ఆఫ్ చిత్తూరు కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఏవో మాధవి అన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని 189 కొత్తపల్లి మరకాల కుప్పం రైతు సేవ కేంద్రాల వద్ద రైతులకు డిజిటల్ ట్రైనింగ్ ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రైతులకు స్మార్ట్ ఫోన్ ద్వారా సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం వ్యవసాయ శాఖ అప్లికేషన్లు డిజిటల్ పేమెంట్లు యూట్యూబ్ ఛానల్స్ నిర్వహణ వాతావరణ స్థితిగతులు చూసుకోవడం మార్కెట్ ధరల గురించి ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తెలుసుకోవడం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని ఏవో మాధవి తెలిపారు రైతులు సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏవో మాధవి మానిటరింగ్ ఆఫీసర్ సుధాకర్ యాదవ్ మాస్టర్ ట్రైనర్ నదీమ్ వి ఏ ఏ తులసి రెడ్డి రైతులు పాల్గొన్నారు

## వడదెబ్బ పరిసరాల శుభ్రత పై అవగాహన...



చంద్రగిరి,మే7 మనం న్యూస్: చంద్రగిరి ఆరోగ్య కేంద్రం వారు చంద్రగిరిలోని పాతపేట కావమ్మ గుడి వద్ద జరిగిన 104 సెషన్ నందు వడ దెబ్బ, పోషకాహారం, వ్యక్తిగత శుభ్రత తదితర విషయాల పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాల కృష్ణ నాయక్ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ వడ దెబ్బ పై బుధవారం ప్రజల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా వారు ప్రసంగిస్తూ ఈ వేసవి లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నందువలన వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గం ల వరకు ఎండ కు తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంల లోపే చూసుకోవాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. అలాగే మాంసాహారం తగ్గించి శాఖాహారం అధికం గా తీసుకోవాలన్నారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లు తో బాటు పండ్ల రసాలు తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్య.క్రమంలో 104 వైద్యాధికారి డాక్టర్ శిరీష, హెల్త్ సూపర్ వైజర్ శ్యామల,ఆశావర్కర్లు గుర్రమ్మ, వెంకట రమణ, పావని ఆరోగ్య కార్యకర్తలు, సావిత్రి, రాజేశ్వరి, శశికళ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ బాబుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి, మే 07,మనం న్యూస్. సత్యవేడు నియోజకవర్గ పర్యటన నిమిత్తం బుధవారం విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కి తిరుపతి విమానాశ్రయం వద్ద ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.

## నేడు సత్యవేడు వివింకే కళ్యాణమండపంలో ప్రజా దర్బార్

సత్యవేడు, మే 07,మనం న్యూస్. : సత్యవేడు పట్టణం వివింకే కళ్యాణ మండపంలో గురువారం రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్బాబు ఆధ్వర్యంలో ప్రజా దర్బారు జరుగుతుందని స్థానిక మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ హేమభూషణం బుధవారం తెలిపారు. గురువారం 8 గంటల నుంచి ప్రజా దర్బార్ ఏవీఎం కళ్యాణ మండపం కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సంబంధించిన వినతలను మంత్రి నారా లోకేష్ స్వీకరించి పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రజలనుంచి వచ్చే అర్జీలను కంప్యూటర్లో నమోదు చేసి సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి మంత్రి నారా లోకేష్ ఆదేశాలు కూడా అధికారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కిషోరి వికాసంపై అవగాహన కార్యక్రమం





కుప్పం మే 7 మనం న్యూస్: గుడిపల్లి మండలం సంబంధించి కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ మే 2 నుండి జూన్ 10 వరకు జరిగే ప్రోగ్రామ్ లో భాగంగా యామగానీపల్లి, కనమనపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని 11 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలు ఉన్న కిషోర్ బాలికలకు ఋతుక్రమ పరిశుభ్రత మరియు లైంగిక విద్య పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అతిథిగా వచ్చివ ఐసిడిఎస్ సూపర్వైజర్ జయంతి మాట్లాడుతూ రుతుక్రమ (ముట్లుపడటం) అనేది స్త్రీ శరీరంలో సహజమైన పక్రియ. ఈ సమయంలో పరిశుభ్రత చాలా ముఖ్యం ఎందుకంటే ఇది ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు ఇన్ఫెక్షన్లను నివారిస్తుందన్నారు. ఈ క్రింది చిట్కాలు రుతుక్రమ పరిశుభ్రత కోసం ఉపయోగపడతాయని తెలిపారు. నాణ్యమైన శానిటరీ ప్యాడ్స్, టాంపాన్లు లేదా మెనస్ట్రువల్ కప్స్ ఉపయోగించండని, అలాగే ప్రతి 4-6 గంటలకు ప్యాడ్ మార్చండి, రక్తస్రావం ఎక్కువగా ఉంటే తరుచుగా మార్చండని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత విషయానికొస్తే రోజుకు రెండు సార్లు స్నానం చెయ్యాలని, జననాంగాలకు శుభ్రమైన నీటితో లేదా సౌమ్యమైన సబ్బుతో కడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైజర్,ఏ ఎన్ ఎం,జీఎం ఆశ అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## నిత్యావసర సరుకులు సక్రమంగా అందడం లేదని మొగిలి గ్రామస్తులు ధర్నా

బంగారుపాలెం మే 7. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మొగిలి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు గత ఒక సంవత్సరం ఆరు నెలలుగా నిత్యావసర సరుకులు సక్రమంగా అందడం లేదని, ఇదివరకే గత ప్రభుత్వంలో మండల కార్యాలయంలోని తాసిల్దార్ కు అర్జీలు సమర్పించినట్లు, అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న ప్రస్తుత ప్రభుత్వానికి కూడా నిత్యావసర సరుకులు అందకపోవడంతో ఎన్నోసార్లు అర్జీలు సమర్పించిన, పూతలపట్టు గత మూడు నెలలకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కు తెలిపిన, ఇంతవరకు సక్రమంగా సరుకులు అందకపోవడం, మే నెలకు 1450 కేజీలు బియ్యం తక్కువ రావడంతో డీలర్ కూడా సతమతమవుతున్నట్లు ప్రజలకు సక్రమంగా అందించకపోవడంతో కొన్ని ఇండ్లవారికి ప్రతి నెల బియ్యం అందకపోవడం అధికారులు పట్టించుకోక పోవడం గ్రామ ప్రజలకు ఆగ్రహావేశం మొదలైంది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ను గ్రామస్తులంతా కలసి మహిళలతోపాటు అర్జీ రూపంలో విన్నవించారు. తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పై అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామని తెలపడంతో, ఇలా కొన్ని నెలలుగా చెబుతున్నారని మొగిలి గ్రామస్తులు ఆగ్రహ వేషానికి గురై మండల కార్యాలయం ముందు గోనె సంచులతో ధర్నా నిర్వహించారు. కావాలి కావాలి మొగిలి గ్రామానికి కొరత లేని రేషన్ బియ్యం కావాలి అంటూ పది నిమిషాల పాటు ధర్నా నిర్వహించారు. ఇలా మండల కార్యాలయంలో పరిష్కారం కానీ ఎడల చిత్తూరు కలెక్టర్ వారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని మొగిలి గ్రామస్తులు తెలిపారు. తలారిగా పనిచేస్తున్న సోమశేఖర్ కొంతమందిని అమాయకులను యామర్తి బియ్యము తింటున్నారని ధర్నాలు గ్రామసభ పోయారు కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మంజునాథ్, ధనుంజయ నాయుడు, ప్రసాద్, తదితర మొగిలి గ్రామస్తులు సుమారు 90 మంది వరకు పురుషులు స్త్రీలు పాల్గొన్నారు

## గాలి వాన బీభత్సంతో విద్యుత్ శాఖకు 10 లక్షల నష్టం



తొట్టంబేడు మే 7, మనం న్యూస్, మండలంలోని పెద్ద కన్నలి, కాసరం, పిల్లమేడు, దయనేడు తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి మంగళవారం రాత్రి విద్యుత్కు అంతరాయం కలిగింది. దీంతో హుటాహుటిన స్పందించిన మండల విద్యుత్ శాఖ అధికారి బాలాజీ తన సిబ్బందితో కలిసి మరమ్మత్తులు నిర్వహించారు. మండలంలో సుమారు 50 కరెంట్ స్తంభాలు, ఒక ట్రాన్స్ఫార్మర్ పాక్షికంగా దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. వాటి విలువ సుమారు 10 లక్షలు పై మాటే ఉంటుందని ఆయన అన్నారు.

## పైమాల ఎల్లప్ప రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్సీ సిపాయి




ఏర్పేడు, మే 07,మనం న్యూస్. మండల%శీ% లోని వికృతమాల పంచాయతీలో ఆకస్మత మరణంచెందిన వన్నె కుల క్షత్రియుల సీనియర్ నాయకులు బీసీ సంఘం జిల్లా సీనియర్ నాయకులు పైమాల ఎల్లప్ప రెడ్డి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్నఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే బియ్యపుమధుసూదన్ రెడ్డి సతీమణి శ్రీ వాణి, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, గిన్నేరు కిషోర్ రెడ్డిలు శ్రద్ధాంజలి ఘటించారు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో ఏర్పేడు కన్వీనర్ రమణయ్య యాదవ్ శ్రీకాళహస్తి బీసీ కన్వీనర్ శివ ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు బండారుపల్లి ముని కృష్ణారెడ్డి మాదమాల సర్పంచ్ వికృతి మాల సర్పంచ్ రామ్మూర్తి వైసిపి సీనియర్ నాయకులు రామయ్య చారి రాజశేఖర్ బాబు లు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశానికి పాత్రికేయులకు అనుమతి లేదా?

### పాత్రికేయులకు సమాచారం ఇవ్వని నేతలు.

సత్యవేడు, మే 7,మనం న్యూస్.: సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన రాష్ట్ర విద్య ,ఐటి శాఖ , మంత్రి నారా లోకేష్ బాబు పర్యటన కు నియోజకవర్గ టిడిపి నేతలు కనీసం.. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సమాచారం ఇవ్వక పోవడం విచారకరం.రెండు రోజులపాటు సత్యవేడు నియోజకవర్గం లో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పర్యటించనున్నారు కార్యక్రమం కు ఆ పార్టీ నాయకులు .. కనీస సమాచారం ఇవ్వక పోవడం గమనార్హం.ఈ విషయమై పాత్రికేయుల నుండి సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి పార్టీ ముఖ్య నేతలతో సమావేశం మరియు ప్రజా దర్బార్ , శ్రీసిటీ లో ఎల్జీ పరిశ్రమ కు భూమి పూజ వంటి కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను యావత్ ప్రజానీకానికి తెలియజేసే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను విస్మరించడం ఎంతవరకు సమంజసమని అటు సీనియర్ పాత్రికేయులు,పాత్రికేయ యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

## సైనికుల క్షేమం కోసంకోలా ఆనంద్ పూజలు.



శ్రీకాళహస్తి, మే 07,మనం న్యూస్: ఆపరేషన్ సిందూర్ భారత సైనికులకు మద్దతుగా బీజేపీ నేత కోలా ఆనంద్ పూజలు చేశారు. పెహల్ గామ్ ఉగ్రదాడిలో భారతీయ ఆడపడుచుల నుదుటి తిలకం చెరిపిన పాకిస్తాన్ ఉగ్రవాదులకు భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సూచనలతో భారత సైన్యం మెరుపు దాడి చేసి ఉగ్రవాదుల

అంతమే భారత లక్ష్యమని సామాన్య ప్రజలు కాదని యుద్ధం కాదని తెలియ జేసినఆపరేషన్ సిందూర్ లో భారత సైనికులు క్షేమంగా ఉండాలనిశక్తి సామర్థ్యాలు పొందాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నేతృతంలో శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న చక్రేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, పట్టణ అధ్యక్షులు హరీష్ రెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి , సురేష్, సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శిలు చందు రాయల్, సిద్దు రాయల్, పుణ్యం ఢిల్లీ కుమార్ , సీనియర్ సభ్యులు అమరనాథ్, లింగా బత్తిన గోపాల్, కందాటి ముని రాజా, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు , సజ్జ హరీష్, యువ మోర్చా సభ్యులు గిరిధర్ సాయి, తులసి రామ్, కుమార్, ధనుష్, పవన్, పునీత్ చోటు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతం... గంగజాతర మహోత్సవం -అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





వెదురుకుప్పం: మనం న్యూస్ మే 7: వెదురు కుప్పం మండలంలోని టీకేఎంపురం(తిరుమల కొండ మాంబా పురం) గ్రామంలో గంగజాతర మహోత్సవం అంరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పిండివంటలతో ప్రసాదాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు మహిళలు తీర్చుకున్నారు. మంగళవారం గంగమ్మకు అంబలి పోసి పూజలు చేశారు. సాయంత్రం ఘఠం కుండను ఊరేగింపుగా ప్రతి ఇంటికీ తీసుకెళ్లి సంప్రదాయ బద్ధంగా చేశారు. రాత్రి అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి పుష్పపల్లకిపై వేంచేపు చేశారు. వెండి తొడుగులతో కూడిన ఆభరణాలతో పాటు పట్టు పీతాంబరాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఇందులో భాగంగా మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపును వైభవోపేతంగా నిర్వహించారు. మహిళలు భక్తి ప్రపత్తులతో మంగళహారతులు, కర్పూర నీరాజనాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఊరేగింపు సంధర్బంగా కేరళ వాయిద్యాలు, డప్పు మోతలతో గ్రామం మోతరిల్లింది. సుమారు 7 గంటల పాటు సాగిన ఊరేగింపులో అమ్మవారు గ్రామ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. యువత పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సందడి చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలి రావడంతో గ్రామం జనంతో కిక్కరి ఒచింది. గ్రామంలో 34 యేళ్ల తరువాత జరిగిన గంగజాతర కనివినీ ఎరుగని రీతిలో చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా అలంకరించాయి. భక్తులకు అన్నదానం చేశారు. విద్యుత్ దీపాలంకరణ ప్రత్యేకంగా నిలిచింది. కొత్తపల్లి రాజేంద్ర కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించారు. వెదురు గుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## వార్డు మెంబర్ రామ్మూర్తి 2, వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం




తిరుపతి రూరల్ శెట్టిపల్లి పంచాయతీ వైసిపి వార్డు మెంబర్ రామ్మూర్తి 2, వర్ధంతి సందర్భంగా అతని మిత్రబృందం ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలిపిరి బాలాజీ లింక్ బస్టాండ్ వద్ద పేదలకు అన్నదానం చేశారు.

వాయిస్: తిరుపతి అర్బన్ శెట్టిపల్లి పంచాయతీ వైసిపి వార్డ్ మెంబర్ గా పనిచేసి ప్రజలకు విశేష సేవలందించిన రామ్మూర్తి 2, వర్ధంతి సందర్భంగా బుధవారంఅతని మిత్రబృందం ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అలిపిరి బాలాజీ లింక్ బస్టాండ్ వద్ద 2 వందల మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అర్ అర్ యాదవ్ మాట్లాడుతూ తమ మిత్రుడు రామ్మూర్తి శెట్టిపల్లి పంచాయతీలో వార్డు మెంబర్ గా పని చేస్తూ అనేక సేవా కార్యక్రమంలో చేశారని గుర్తు చేశారు.. నేటికీ ఆయన జ్ఞాపకాలు మమ్మల్ని వెంటాడుతున్నాయని అన్నారు.. సమాజంలో ప్రతి ఒక్కరూ వారి స్నేహితులు కానీ బంధువులు కానీ మృతి చెందితే వారి జ్ఞాపకార్థం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే మృతి చెందిన వారి ఆత్మ కు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో సమాజానికి తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రామ్మూర్తి మిత్రబృందం ,తిరుపతి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ విజయ్ యాదవ్,, రాజు ,చిట్టిబాబు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన అయూబ్ ఖాన్, గురవయ్య





తిరుపతి, మే 7: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీ ఎస్పీడీసీఎల్) డైరెక్టర్లుగా పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్యలు బాధ్యతలను స్వీకరించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ ప్రాజెక్టు విభాగపు డైరెక్టర్ గా పి. అయూబ్ ఖాన్ ను, టెక్నికల్ విభాగపు డైరెక్టర్ గా కే. గురవయ్యను నియమిస్తూ రాష్ట్ర ఇంధన శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో బుధవారం ఉదయం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో వారు తమ బాధ్యతలను స్వీకరించారు. డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అయూబ్ ఖాన్, గురవయ్యలు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును సరఫరా చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కాగా నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ కే. సంతోష రావు వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే సంస్థ అధికారులు, సిబ్బంది నూతన డైరెక్టర్లను

# నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడు

**గెరిల్లా యుద్ధ తంత్రకళను ఉపయోగించి బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించిన "మన్యం వీరుడు" అల్లూరి సీతారామరాజు.**

**జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.**

**స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్బంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ఘన నివాళులు అర్పించారు.**

**1897 జూలై 4 - 1924 మే 7**





రాయచోటి మే 07 మనం న్యూస్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పూల మాల వేసి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో రామరాజు తండ్రి వెంకట రామరాజు తల్లి సూర్యనారాయణమ్మ 9వ తరగతి వరకు చదివిన అల్లూరి సంస్కృతం జోతిష్యశాస్త్రం జాతక శాస్త్రం విలువిద్య గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు సీతారామరాజు ప్రధాన అనుచరుడు సేనాని గాం గంటందొర ఈయనది నడింపాలెం గ్రామం గంటందొర మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు 1922 ఆగస్టు 22న చింతపల్లి బ్రిటిష్ పోలీస్ స్టేషన్పై తొలిసారి దాడి చేశారు 23వ తేదీన క్రిష్ణదేవీపేట బ్రిటిష్ పోలీస్ స్టేషన్ 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి బ్రిటిష్ పోలీస్ స్టేషన్పై దాడిచేశారు ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు ఆయన గెరిల్లా యుద్ధ తంత్రకళను ఉపయోగించి బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించారు స్థానికులు ఆయనను మన్యం వీరుడు అని పిలుచుకునేవారు.ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది రాజు అనుచరులను చంపేసింది

బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది బ్రిటీష్ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన రాజు స్వయంగా లొంగిపోయారు సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయన్ని చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలు జరిపారు సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15 1947న భారత ప్రజలకు లభించింది భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు మన్యం వీరుడు అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు మన్యం ప్రజల హక్కుల కోసం స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన మహనీయుడు భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు బ్రిటీషు వారితో అలుపెరగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు నేడు భౌతికంగా మన మధ్యలేనప్పటికీ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ పట్టుదల ఆదర్శనీయం స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు ఏఆర్ డిఎస్పీ. యం.శ్రీనివాసులు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకరమల్లయ్య స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు పి.రాజారమేష్ కె. రాజారెడ్డి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాఘవరెడ్డి. రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య ఇతర పోలీసు అధికారులు డీపీఓ సిబ్బంది పోలీసు సిబ్బంది మహిళా పోలీసులు హోంగార్డులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి... ఆపరేషన్ సింధూర్ గర్వకారణం...

# ఉగ్రవాదస్తావరలపై దాడులు సరైనదే

**శాసనసభ్యులు ఎం షాజహాన్ బాషా**



మదనపల్లి, మే 7,మనం న్యూస్: ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణం అని మదనపల్లె శాసనసభ్యులు ఎం షాజహాన్ బాషా తెలిపారు. ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టిన సందర్భంగా భారత ప్రభుత్వాన్ని ప్రశమ్మించిన మదనపల్లి శాసనసభ్యులు ఎం షాజహాన్ బాషా ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు నేర్పించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధు పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశించారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగా భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టినందుకు ఆర్మీ జవానులను అభినందిస్తూ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీవారి సేవలో విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్

తిరుమల,మే 07,మనం న్యూస్: కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ రవి కుమార్, జనరల్ సెక్రటరీ రాఘవులు తో కలిసి బుధవారం ఉదయం స్వామివారి నైవేద్యం విరామ సమయం అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

స్వామివారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన పహల్గాం దాడికి ప్రతికార చర్యగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ తో పాటు పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని తొమ్మిది ఉగ్రవాది ప్రాంతాలను గుర్తించి భారత్ వైమానిక దాడులు చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ధర్మం, శాంతి కోసం భారత్ పోరాటం చేస్తోందని తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు కూడా మెండుగా భారత్ పై ఉందని దేవుడే మనకు తోడుగా ఉన్నాడని అన్నారు.

## బోర్డుల మీద పేరు మారినంత మాత్రాన అభివృద్ధి చేసినట్ట

### జగనన్న సంక్షేమం పైన కూటమి ప్రభుత్వం రంగులు

### వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్




రాయచోటి మే 07 మనం న్యూస్: నవరత్నాలు పేదలందరికీ ఇల్లు అనే పథకం కింద వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు పక్క గృహాలు కల్పించాలన్న సద్దుద్యేశంతో జగనన్న కాలనీల నిర్మాణం చేపట్టింది వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మీడియాతో మాట్లాడుతూ జగనన్న నవరత్నాల ఇందులో భాగంగా రాష్ట్రంలోనే అతిపెద్ద కాలనీలో అన్నమయ్య జిల్లాలోని నారాయణరెడ్డి పల్లి సమీపంలో ఉన్న జగనన్న కాలనీ ఆంధ్రరాష్ట్రం లోని రెండో స్థానం లభించింది. కాలనీలో సుమారు ఏ, బి, సి పేరిట మూడు బ్లాకులు ఏర్పాటుచేసి 14 వేల ఇండ్ల నిర్మాణం కోసం లేఔట్ పూర్తి చేశారు ఇందులో తొలి దశలోనే సుమారు 8000 మందికి గత ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసి నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో శ్రద్ధ చూపకపోగా ప్రస్తుత ప్రభుత్వం జగన్ హయాంలోని జరిగిన అభివృద్ధి పథకాల పేర్లు మార్చి అంతా తామే చేశామని కలర్ ఇచ్చుకోనేందుకు శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 మసాలవుతున్నా పేదల గృహాల నిర్మాణానికి ఒక్క సెంటు భూమి ఇవ్వకుండా ఇప్పుడు పేరు మార్చడం ఏంటి. పలువురు కుక్కల ఏలేసుకుంటున్నాను రాయచోటిలో పట్టణ పేద ప్రజల కోసం సంబేపల్లె మండలం నారాయణరెడ్డిపల్లె వద్ద శ్రీకాంత్ రెడ్డి 250 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను సేకరింపచేసి లేఅవుట్ ను త్వరితగతిన పూర్తి చేయించి పేదలకు అంకితం చేశారు భూగర్భ డ్రైనేజీ రహదారులు త్రాగునీటి సౌకర్యాలను పెద్దఎత్తున కల్పించారు నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీలో విద్యుత్ సౌకర్యం కోసం రూ 8 కోట్ల రూపాయలను జగన్ సర్కార్ ఖర్చు చేసింది ఇందులో 33/11 కె వి సబ్ స్టేషన్ ఏర్పాటు 90 ట్రాన్స్ ఫార్మర్లు 2000 విద్యుత్ స్తంభాలు 1000 స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయడంతో అది అధర్శకాలనీ గా మరో పట్టణం ఆవిష్కృతమైంది ప్రస్తుత పేదలకు మంచి చేసి వాటికి తమ ప్రభుత్వం పేర్లు పేటేటుకోవాల్సింది పోయి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లో అమలైన అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ తమ పార్టీ రంగు పుసుకోవడం పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు అని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ ఎద్దేవా చేశారు.

## బియ్యం కార్డులకు దరఖాస్తుల్లు నేటి నుంచి గ్రామ వార్డు సచివాలయాల్లో స్వీకరణ




రాయచోటి మే 07 మనం న్యూస్: బియ్యం కార్డులకు అర్హులైన వారికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది కొత్త కార్డుల కోసం ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న వారంతా ఈరోజు నుంచి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో జూన్ 7వ తేదీ వరకు గ్రామ వార్డు సచివాలయ ద్వారా కొత్త బియ్యం కార్డులతో పాటు కుటుంబ విభజన కుటుంబ సభ్యులకు తొలగింపు చేర్పులకు దరఖాస్తులు చేసుకోవచ్చు గ్రామీణ ప్రాంతాల్లో లక్ష పట్టణ నగర ప్రాంతాల్లో రూ. 1.20 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారంతా కార్డులకు అర్హులని అధికారులు తెలిపారు అర్హులైన వారికి క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ కార్డులు అందజేయనున్నారు పిఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబంలో ఉండే సభ్యుల వివరాలుతో పాటు గత ఆరు నెలల నుంచి తీసుకున్న సరుకులు వివరాలు తెలుస్తాయి జిల్లాలో ఇంకా పూర్తిస్థాయిలో ఈ కేవైసీ పూర్తి కాలేదు వారంతా ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఈనెలాఖరు వరకు అవకాశం ఇచ్చారు కేవైసీ కానీ కుటుంబ సభ్యుల పేర్లను కూడా చేర్పునకు దరఖాస్తులు చేసుకోవచ్చు రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్ గారు తెలిపారు.

## విద్యుత్ వైర్లు తగిలి గడ్డి ట్రాక్టర్కు అంటుకున్న మంటలు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



సుండుపల్లి మే 07 మనం న్యూస్: మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద విద్యుత్ వైర్లు తగిలి గడ్డి లోడుతో వెళుతున్న ట్రాక్టర్కు మంటలు వ్యాపించాయి దీంతో స్థానికుల కేకలు ఆర్తనాధాలతో గమనించిన డ్రైవర్ ట్రాక్టర్ ను స్పీడుగా తీసుకెళ్లి ఊరి అవతల నిలిపి మండుతున్న ట్రాలీని వదిలేసి ఇంజన్ పక్కన పెట్టాడు దీంతో పెను ప్రమాదం తప్పింది వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం తిమ్మసముద్రం నుండి ట్రాక్టర్లో గడ్డి వేసుకుని దుద్యాలకు వెళుతుండగా సుండుపల్లి బస్టాండ్ సర్కిల్లోని నాలుగు రోడ్ల వద్ద ట్రాక్టర్ ట్రాలీ లో ఉన్న గడ్డిలోడుకు విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్తో మంటలు వ్యాపించాయి దీంతో స్థానికులు గట్టిగా కేకలు వేయడంతో ట్రాక్టర్ డ్రైవర్ అబ్జర్వ్ అలీ ట్రాక్టర్ ను స్పీడ్ గా తీసుకొని ఊరి అవతల ముస్లిం స్మశాన వాటిక దగ్గర నిలిపివేయడంతో అక్కడే ఉన్న సర్వీసింగ్ సెంటర్ వారు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన వీలు కాకపోవడంతో స్థానికుల సహాయ కార్యక్రమాలతోట్రాక్టర్కు ట్రాలీని తగిలించి కుప్పలు కుప్పలుగా మండుతున్న గడ్డిని వదిలివేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ప్రమాదవశాత్తు మండల కేంద్రంలో ఈ సంఘటన జరిగి ఉంటే పెను ప్రమాదం జరిగేదని డ్రైవర్ చాకచక్రంతో ఊరి అవతల తీసుకెళ్లడంతో పెను ప్రమాదం తప్పిందని పలువురు తెలిపారు

## అధికారిక లాంచనాలతో సుగవాసి పాలకొండ్రాయుడు అంత్యక్రియల నిర్వహణ.

### ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మే 07 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేట మాజీ ఎంపీ మరియు రాయచోటి మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు అంత్యక్రియల నిర్వహణ అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం 09:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు

రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ్రాయుడు మంగళవారం ఉదయం మరణించిన సంగతి తెలిసిందే ఈ మేరకు ఆయన అంత్యక్రియలను అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం నిర్వహించేందుకు కావలసిన ఏర్పాట్ల కోసం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు ఇతర అధికారులకు వివిధ సూచనలను చేసినట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## రాయచోటి నియోజకవర్గం పెద్దాయన కీర్తిశేషులు సుగవాసి పాలకొండరాయుడు అంతిమయాత్ర వివరాలు



రాయచోటి మే 07, మనం న్యూస్: గురువారం 08:05:2025 ఉదయం 9:00 గంటలకు రాయచోటి పట్టణంలోని ప్రీతం రెసిడెన్సీ నందు ప్రారంభమవుతుంది. ప్రీతం రెసిడెన్సీ నుండి బస్టాండ్ బంగ్లా ఠాణా మాసాపేట మీదుగా వరిగ రోడ్డు గుండా మునెప్పగారిపల్లి బుగ్గ పాత రాయచోటి మీదుగా అంతిమయాత్ర జరిగి గౌతమ్ హాల్ దగ్గర అంత్యక్రియలు జరుగును ఈ అంతిమయాత్ర కార్యక్రమానికి సుగవాసి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.



ఉమ్మడి కడప జిల్లా రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాజంపేట మాజీ ఎంపి సుగవాసి పాలకొండరాయుడు మృతి బాధాకరం... వారి పార్థివ దేహానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి రాటకొండ మధుబాబు,మరియు రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ రాజంపేట పార్లమెంట్ రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంటి కొండ వెంకటేష్

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి ఆపరేషన్ సింధూర్ గర్వకారణం


### ఉగ్రస్థావారలపై దాడులు సరైన చర్యలు....

### మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లి, మే 7,మనం న్యూస్: ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణం అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టిన సందర్భంగా భారత ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ నిస్సార్ అహమ్మద్ పత్రిక ప్రకటనలు విడుదల చేశారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు నేర్పించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధు పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశించారు. యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగా భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టినందుకు ఆర్మీ జవానులను అభినందిస్తూ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న 347 తాబేళ్లు పట్టివేత



అక్రమంగా తరలిస్తున్న 347 తాబేళ్లను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఆటనీ డివిజన్, లక్కవరం రేంజీ పరిధిలోని తులసిపాక గ్రామ శివారు ప్రాంతంలోని సోకిలేరు బ్రిడ్జ్ వద్ద బుధవారం ఉదయం అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. లక్కవరం రేంజ్ అటనీ క్షేత్రాధికారి గవిరెడ్డి వెంకట నానాజీ తెలిపిన వివరాల ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి ఒడిశా రాష్ట్రానికి ఆటోలో తరలిస్తున్న పన్నెండు బస్తాల్లోని 347 తాబేళ్లను అధికారులు పట్టుకున్నారు.ఆటో తాబేళ్లను స్వాధీనం చేసుకుని, అవబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామంలో రంగోలి పోడి విక్రేత నెల్లూరి శ్రీనుని అరెస్టు చేశారు స్వాధీనం చేసుకున్న 347 తాబేళు లో 65 తాబేళ్లు చనిపోయాయి వాటిని చెక్పోస్టు సమీపంలో అటవీ ప్రాంతంలో దహనం చేశారు బ్రతికున్న 282 తాబేళ్లను చింతూరు శబరి నదిలో విడిచిపెట్టినటు పేర్కొన్నారు ఈ దాడిలో ఎఫ్ఎస్ ఓ విజయకుమార్, ఎఫ్ బీ వో లు సరిత, కుమారి, హెల్పర్లు పాల్గొన్నారు.

## కొదలమడుగు సర్పంచి మాలతీ ప్రతాప్ కుమారుడు జి. వెంకటేష్ ఆకస్మిక మరణం

### వారి కుటుంబాన్ని పరామర్శించిన పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ పార్టీ నాయకులు




బంగారుపాలెం మే 7 మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు ఎక్స్ ఎమ్మెల్యే%ఎ% సునీల్ కుమార్ బంగారుపాళ్యం మండలం కొదలమడుగు. గ్రామపంచాయతీకి చెందిన సర్పంచ్ మాలతి ప్రతాప్ కుమారుడు జి.వెంకటేష్ ఎంబి.బిఎస్. ఎంఎస్,ఆకస్మిక మరణం మండలంలో అనుకోకుండా జరిగిన ఈ సంఘటన ఎంతో బాధాకరం. తమ కుమారుడి ఆకస్మిక మరణంతో శోకసంద్రం లో ఉన్న వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ అలాగే . టేకుమంద గ్రామపంచాయతీ చెందిన పార్టీ లీడర్ ఎక్స్ డీలర్ రామ్మూర్తి . మరణించడం పార్టీకి చాలా బాధాకరమని .ఎక్స్ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి రైతు నాయకులు . ప్రవీణ్ రెడ్డి. పాలాక్షి.రెడ్డి. స్టేట్ బీసీ సెక్రెటరీ అమర్ సర్పంచ్ రత్నం. బీసీ నాయకుడు మొగలేశ్వర. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు. మండల యూత్ అధ్యక్షులు. గజేంద్ర సర్పంచ్ వాణి ప్రియ . సర్పంచ్ నిర్మల సోము శేఖర్. పాల్గొని వారికి ఘన నివాళి అర్పించారు.

## అకాల వర్షానికి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన బొజ్జల సుధీర్ రెడ్డి.




శ్రీకాళహస్తి మే 7, మనం న్యూస్, మంగళవారం కురిసిన అకాల వర్షానికి మృతి చెందిన కుటుంబాలను బుధవారం పరామర్శించిన స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఏర్పేడు మండలం వికృతమాలలోని ఎల్లప్ప రెడ్డి, చిందేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఆంజనేయులు భౌతిక కాయాలకు వారి స్వగ్రామానికి వెళ్లి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి వారిని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు

## నంది వాహనంపై ఊరేగిన పరమశివుడు



చౌడేపల్లి మే 7 మనం న్యూస్: స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శివపార్వతులు నంది వాహనంపై ఊరేగారు పగలు ఇత్తడి వాహనానికి రామనాథం ఉభయదారులుగా వ్యవహరించగా రాత్రి నంది వాహనానికి కడియాల మోహన్రావు కడియాల చంగల్రాయప్ప కడియాల నగేష్ కడియాల అంజన్న కుమారులు ఉభయ దారులుగా వ్యవహరించారు రాత్రి సమయంలో పట్టణంలోని బలిజ కులస్తులకు చెందిన మహిళలు దీపారాధన నంది వాహనంలో హైలెట్గా నిలిచింది ఏటా నంది వాహనాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు.

## ఘనంగా వాసవి జయంతి వేడుకలు



చౌడేపల్లి మే 7 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లిలో బజారు వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే ప్రతి ఇంటి నుంచి మహిళలు పాలను తీసుకెళ్లి స్వయంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించారు అనంతరం ఆలయంలో వివిధ హోమాలు తులాభారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు వాసవి జయంతి సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ దుకాణాలను మూసివేశారు వాసవి జయంతిని పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు..

## ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి



చౌడేపల్లి మే 7 మనం న్యూస్: ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు విధిగా నిర్వహించాలని పలువురు దళిత నాయకులు బుధవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు మండల వ్యాప్తంగా దళితుల సమస్యలు అధికంగా ఉన్నాయని ఈ మేరకు ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సివిల్స్ డే వంటి కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని వారు తాసిల్దారులు కోరారు కార్యక్రమంలో బ్యాంకు రెడ్డప్ప కృష్ణమూర్తి బస్టాండ్ శేఖర్ గంగాధరం శ్రీనాథ్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీ రుణాలకోసం దరఖాస్తు లు ఆహ్వానం

### ఎంపీడీవో గిడ్డయ్య



చిన్నగొట్టిగల్లు మే 7మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్,మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసిందని అర్హులైన వారి నుంచి దరఖాస్తు లు స్వీకరిస్తున్నామని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు . బుధవారం ఎంపీడీఓ గిడ్డయ్య స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలు క్రైస్తవులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం జీవనోపాధి కల్పన దిశగా బ్యాంకులు అనుసంధానంతో సబ్సిడీ రుణాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ముస్లింలు క్రైస్తవులు 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు కుల ధ్రువీకరణ పత్రము రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ వయసు నిర్ధారణ సర్టిఫికెట్ కలిగి ఉండి ఈ నెల 25-5-2025 తేదీ లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మైనారిటీలకు 1లక్ష నుండి 8 లక్షల వరకు రుణాలు మరియు క్రైస్తవులకు మైనారిటీలకు లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు అందజేస్తారు అన్నారు. ఎంపికైన వారికి 50% సబ్సిడీని ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బంగారుపాలెం మండల కేంద్రంలో అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్ పీ విక్రం జన్మదిన వేడుకలు

బంగారుపాలెం మే 7. మనం న్యూస్: బంగారు పాలెం మండల కేంద్రంలోని ఎన్ఆర్ఐ ఎన్ పీ విక్రమ్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. మొదటగా భారీ కేక్ కట్ చేసి పార్టీ అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు.అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.మండల కేంద్రంలో 41 పంచాయతీలకు గాను యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి జనార్ధన్ గౌడ్, కోకా ప్రకాష్ నాయుడు, తగ్గువారి పల్లి లోకనాథ్ నాయుడు అండ్ బ్రదర్స్, సూరి నాయుడు, బిసి రవీంద్రనాయుడు, బెజవాడ చందు, నవీన్, రమేష్, వెంకటేష్, శివ,బాలకృష్ణ నాయుడు, స్వామి దాస్, గిరి, లోకేశ్వర్, దాము, నలగాంపల్లి బీసీ కాలనీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ , క్రిస్టియన్,వర్గాల సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోండి..

### ఎంపీడీవో మోహన్ మురళి



ఎస్ఆర్ పురం మే 7 (మనం న్యూస్).. ఎస్ఆర్ పురం మండలంలోని మైనారిటీ మరియు క్రిస్టియన్ వర్గాలకు సబ్సిడీ రుణాలకు 25-05-2025 లోగా దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్. హరినాధ రెడ్డి తెలిపారు. మైనారిటీలకు రూ. లక్ష నుంచి రూ.8 లక్షల వరకు మరియు క్రిస్టియన్ మైనారిటీలకు రూ లక్ష నుంచి రూ 5 లక్షల వరకు రుణాలను అందిస్తా మన్నారు. ఎంపికైన వారికీ 50 శాతం సబ్సిడీ మంజ%వ%రీరవుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు %https://apobmms.apcfss.in% వెబ్ సైట్ నందు అప్లై చేసుకోనవలసినదిగా కోరడమైనది....

## మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు



పుంగనూరు మే 7 మనం న్యూస్: పుంగనూరు రాజు క్షత్రియ సేవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు కొత్త యిండ్లు ఎన్.జి.ఓ కాలనీ రాజు క్షత్రియ సేవ సంఘం కార్యాలయం నందు విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా క్షత్రియు లు అందరు కలసి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్షత్రియ సంఘం గౌరవ అధ్యక్షులు భక్తవత్సల రాజు మాట్లాడుతూ విప్లవ జ్యోతిగా, పోరాట యోధునిగా,మన్యం వీరునిగా అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని, స్వాతంత్ర్య ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసిన వారి ఆశయ సాధన కోసం ప్రజల కోసమే పనిచేయాలని అల్లూరి సీతారామరాజు కొందరు సమరయోధులకు నిజమైన ఘన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ సంఘం సభ్యులు రెడ్డెప్ప రాజు, కె.సుబ్రహ్మణ్యం రాజు,చిన బాబు,కె.లక్ష్మణ్ రాజు, భాస్కర్ రాజు,సతీష్ కుమార్ రాజు,జ్యోతి రాజు,జగదీశ్ రాజు,ఎన్. మంజు రాజు, సుదర్శన్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, నారాయణ రాజు, క్షత్రియ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆమినిగుంట లో 104 సేవలు



చౌడేపల్లి మే 7 మనం న్యూస్: మండలంలోని ఆమెని గుంటలో బుధవారం 104 సేవలను నిర్వహించారు విలేజ్ హెల్త్ క్లినిక్ లో డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ సదస్సు జరిగింది గర్భవతులు బాలింతలను పరీక్షించే సూచనలు ఇచ్చారు రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోమన్నారు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు టీ కాలు వేయించాలన్నారు బిపి చక్కెర వ్యాధిగ్రస్తులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు కొత్త కోడల్లు ఎన్టీఆర్ వైద్య సేవ కార్డులలో చిరునామా మార్పులు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బహుద్దిన్ హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ రమణ ఏఎన్ఎం గీత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి.

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.



ఉపాధిహామీ పథకం కింద పనిచేసే కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి నారాయణ డిమాండ్ చేశారు. కర్నూలు మండలం లోని పంచలింగాల,తాండ్రపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లా వ్యాపితంగా ఉపాధి హామీ కూలీల వేతనాలు అందరికీ రాలేదని, పనిచేసిన వారంలోగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అలాగే పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, సరఫరా చేయాలని, అలాగే పనిచేసిన కూలీలకు ఎంత వేతనం వచ్చిందో తెలియాల్సిన అవసరం ఉందని అందుకు వారంలోగా వేతనాలు ఇవ్వాలని, పేస్లిప్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, పై సమస్యలు పరిష్కారం కోసం జిల్లా వ్యాపితంగా ఉద్యమం చేపడతామన్నారు, వేసవిలో తీవ్రమైన ఎండలు వున్నందున %శీతిం% లు, మజ్జిగ సరఫరా చేయాలని వారు అన్నారు. పర్యటనలో ఈ తాండ్రపాడు సర్పంచ్ ఎస్ బాలపీరా, పంచలింగాల మాజీ సర్పంచ్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద

# నిర్వహించిన సివిల్ మాక్ డ్రిల్ విజయవంతం..

### యుద్ధం అనివార్యమైనప్పుడు ప్రజలు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలిపేందుకే సివిల్ మాక్ డ్రిల్ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాజంపేట మే 07 మనం న్యూస్: రాజంపేట డివిజన్ మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద నిర్వహించిన సివిల్ మాక్ డ్రిల్ విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశ హోం శాఖ ఆదేశాల మేరకు భారత పౌరులు ఏ విధంగా సన్నద్ధంగా ఉండాలో తెలియజేసేందుకు దేశవ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దీనిలో భాగంగా అన్నమయ్య జిల్లాలోని మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు శత్రుదేశం నుంచి మనదేశంలోని ఏ ప్రాంతం మీదైనా లేదా డ్యాములు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు డిజిటల్ నెట్వర్కులు వంటి ముఖ్యమైన వ్యవస్థల మీద దాడి జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేసేందుకే ఈ మాక్ డ్రిల్



కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు మంగంపేట లోని ఏపీఎండిసి వద్ద అత్యవసర పరిస్థితులలో సిబ్బంది మరియు ప్రజలు ఏ విధంగా అప్రమత్తమవ్వాలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పోలీస్ రెవెన్యూ మరియు అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో నిర్వహించామని పేర్కొన్నారు ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ సివిల్ మార్క్ డ్రిల్ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం 04 గంటల 05 నిమిషాలకు సైరన్ మోగించి ప్రారంభించామన్నారు 04 గంటల 15 నిమిషాలకు దగ్గరలోని ప్రజలందరికీ మెసేజ్లు మరియు ఇతర మార్గాల ద్వారా అప్రమత్తం అవ్వాలని సూచించామన్నారు ఏపీఎండిసి రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ కార్మిక శాఖ తదితర శాఖల సమన్వయంతో ప్రభావిత ప్రజలకు అవసరమయ్యే చర్యలు చేపట్టామన్నారు ఎలక్ట్రిక్ ఫెయిల్యూర్ ద్వారా బ్లాక్ అవుట్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను సాయంత్రం 06 గంటల నుండి ప్రారంభం నుంచి 08:30 గంటల వరకు చేపట్టామన్నారు ప్రజలకు అవసరమైన సూచనల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు దాడులు జరిగినప్పుడు ప్రజలను ఉంచేందుకు సురక్షిత ప్రాంతాలను కూడా గుర్తించామన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్ ఏపీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి ఓబులవారిపల్లి ఎస్సై తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రాగి మాను పెంట. రైతులకు స్టీల్ ఆఫ్ డిజిటల్ పై శిక్షణ ఇస్తున్న అధికారులు

బంగారు పాల్యం మే7. మనం న్యూస్. రాగిమనుపెంట గ్రామపంచాయతీలో రైతులకు స్టిల్ ఆఫ్ డిజిటల్ శిక్షణ కార్యక్రమం బుధవారం జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ ఆర్ విజయ శంకర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమం రిసోర్స్ పర్సన్ %ఎనాా% ఎస్ యాస్మిన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు స్మార్ట్ ఫోన్ లో ఉపయోగాలు డిజిటల్ పేమెంట్లు ఫోన్ పే ద్వారా లావాదేవీలు ఎలా చేయాలో రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే యూట్యూబ్ నందు రైతులకు పనికి వచ్చే యూట్యూబ్ ఛానల్ అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ తరపున ఉన్నటువంటి పాడి పంటల ఛానల్, రైతు నేస్తం ,తెలుగు రైతుబడి తదితర యూట్యూబ్ ఛానల్ నందు రైతులు తాము సాగు చేయవలసిన పంట రకాల వ0గడాలు పంట ఏ కాలంలో వేయాలి, ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించాలి అలాగే రైతులు స్మార్ట్ ఫోన్ లో ఉండు గూగుల్ ద్వారా సెర్చ్ చేసి వాతావరణ విషయాలు, రానున్న పది రోజుల్లో ఎటువంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయి వర్షపాతం సూచనలు మొదలు విషయాలు తెలుసుకుని తద్వారా వాళ్ల పంటలువిత్తుకోవడం లేదా కోత కోసుకోవడం ఎరువులు వేయడం పురుగుమందు పిచికారి చేయడం లాంటి పనులు కూడా వాళ్ళు తెలుసుకొని వాళ్ల పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా సక్రమంగా చేసుకోవచ్చని వారు తెలియజేశారు. .ప్లే స్టోర్ నందు వ్యవసాయ యాప్స్ అయినటువంటి అగ్రీ సెంట్రల్ యాప్, ఎన్ పి ఎస్ ఎస్ యాప్, ప్లాంటిక్స్ యాప్, వ్యవసాయ యాప్ మొదలగు యాప్ లను డౌన్లోడ్ చేసుకుని వాతావరణ వివరాలను, సూచనలను పంటలకు వచ్చు పురుగులు మరియు తెగలను గుర్తించడం,నివారించడానికి ఏ పురుగుమందులను ఎంత మోతాదులు వాడాలి మరియు ఆ పురుగు మందులు దగ్గర్లోని ఏ ఫర్టిలైజర్ షాప్ లో లేక పురుగు మందులు షాపుల్లో దొరుకును కూడా యాప్ లో తెలుసుకోవచ్చును. అదేవిధంగా



పై యాప్ ను ఉపయోగించి వ్యవసాయ పంటలు ధరలు ఏ ఏ మార్కెట్లో ఎంత ఉన్నాయో తెలుసుకుని అధిక ధరలు ఉన్న మార్కెట్లో రైతులు వ్యవసాయ పంటలను, పండ్లు మరియు కూరగాయలను అధిక ధరలకు అమ్ముకొని లాభాలు పొందవచ్చునని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో వాట్సాప్ గ్రూప్ ఏ విధంగా ఏర్పాటు చేయాలి వారికి తెలిసిన విషయాలను ఆ గ్రూప్లో ఏ విధంగా షేర్ చేసుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కు సంబంధించిన పథకాలు పీఎం కిసాన్ పి ఎం ఎఫ్ బి వై, ఈ నామ్, ఉద్యాన పథకాలైన ఆర్ కె వి వై, ఎం ఐ డి హెచ్, పి ఎం కె ఎస్ వై, మరియు పశుసంవర్తన శాఖ పథకాలైన రాష్ట్రీయ గోకుల్ మిషన్ , నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మొదలగు పథకాలను అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన %ూవీజుఉూ, ూవీ% విశ్వకర్మ %ంఎష్ట్రవఎవ% ల గురించి విపులముగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొందినటువంటి రైతులు ఒక్కొక్కరు పదిమందికి శిక్షణ ఇచ్చినట్లయితే వారికి టాప్ త్రీ లోని ముగ్గురికి రైతులకు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు మొదటి బహుమతిగా 20 వేలు రెండో బహుమతిగా 12 వేలు మూడో బహుమతిగా 8 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను కలెక్టర్ చేతుల మీదగా అందించి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం విలేజ్ వ్యవసాయ అసిస్టెంట్ స్వాతి ఎంపీ ఈవో రాణి ప్రమీల, స్థానిక రైతులు పాల్గొని విజయవంతం చేశారు.










### రాయచోటి నియోజకవర్గం పెద్దాయన కీర్తిశేషులు

## సుగవాసి పాలకొండరాయుడు అంతిమయాత్ర వివరాలు

రాయచోటి మే 07, మనం న్యూస్: గురువారం 08:05:2025 ఉదయం 9:00 గంటలకు రాయచోటి పట్టణంలోని ప్రీతం రెసిడెన్సీ నందు ప్రారంభమవుతుంది. ప్రీతం రెసిడెన్సీ నుండి బస్టాండ్ బంగ్లా ఠాణా మాసాపేట మీదుగా వరిగ రోడ్డు గుండా మునెప్పగారిపల్లి బుగ్గ పాత రాయచోటి మీదుగా అంతిమయాత్ర జరిగి గౌతమ్ హాల్ దగ్గర అంత్యక్రియలు జరుగును ఈ అంతిమయాత్ర కార్యక్రమానికి సుగవాసి అభిమానులు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

### కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో

# కృత్రిమ అవయవాల ఉచిత పంపిణీ కార్యక్రమం.

రాయచోటి, మే 7,మనం న్యూస్.ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు కార్పొరేట్ భాగస్వాములు ఒకే దిశగా కృషి చేస్తే, సామాజిక మార్పు ఎంత గొప్పగా సాధ్యమవుతుందో చూపించే ప్రత్యేక ఉదాహరణగా అన్నమయ్య జిల్లా, రాయచోటి కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో కృత్రిమ అవయవాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ , ఫ్రీడమ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. సుందర్ మరియు శ్రీ సుధర్శన్ రెడ్డి %-% చెన్నై, యాక్సెస్ హెల్త్‌కేర్, వారా కంపెనీలు, వయో వృద్దులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కృష్ణ కిషోర్ , వెలుగు సంస్థ సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి విచ్చేసారు . ఈ కార్యక్రమం ద్వారా 180 మంది అవయవాలు కోల్పోయిన లబ్ధిదారులకు, ఒక్కొక్కటి రూ. 15,000 విలువ కలిగిన కృత్రిమ కాళ్లు/చేతులు పూర్తిగా ఉచితంగా అందజేశారు . లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా తయారు చేసిన ఈ ప్రోస్తెటిక్ అవయవాలు వారి జీవితాలను మార్చే అవకాశాన్ని కల్పించాయి.ఈ కార్యక్రమానికి యాక్సెస్ హెల్త్‌కేర్ మరియు వారా కంపెనీలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (%జూ=%) కింద రూ. 24,00,000 విరాళంగా అందించి పెద్దపాటి తోడ్పాటును






అందించాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఫ్రీడమ్ ట్రస్ట్ తన సాంకేతిక నైపుణ్యం మరియు మానవతా దృక్పథంతో ముందుండి నడిపించింది .

ఈ కార్యక్రమం సమగ్ర పాలన మరియు సామాజిక బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ప్రభుత్వ యంత్రాంగం, %చీ .+ .ూ% లు మరియు కార్పొరేట్ సంస్థలు ఒకే లక్ష్యంతో కలిసి పనిచేస్తే, ఈ సమాజాన్ని నిశ్చయంగా అభివృద్ధి పథంలో నడిపించవచ్చు అని తెలియజేశాయి .

జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమం సాధ్యమయ్యేలా సూత్రధారులుగా వ్యవహరించి, లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాల్లో చూపిన చొరవ ప్రత్యేకంగా ప్రశంసనీయమైనది.

ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఫ్రీడమ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. సుందర్ మరియు సుధర్శన్ రెడ్డి %-% చెన్నై, యాక్సెస్ హెల్త్‌కేర్, వారా కంపెనీలు, వయో వృద్దులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కృష్ణ కిషోర్ వయో వృద్దులు మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది , వెలుగు సంస్థ సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.